క్లుప్తంగా

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



ఆందోళన చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

జగిత్యాల: సమగ్ర శిక్షాలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని తెలంగాణ సమగ్ర శిక్షా జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఓల్డ్ హైస్కూల్‌లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంటనే కనీస స్కేలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 10 లక్షల బీమా సైతం వెంటనే కల్పించి విద్యాశాఖ నియమకాల్లో వెయిటేజ్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, రవీందర్, నారాయణ పాల్గొన్నారు.

నాణ్యమైన బోధన కోసమే 'ఉన్నతి'



మాట్లాడుతున్న ఎంఈవో నరేశం

కోరుట్ల: బోధనలో కొత్త మెళకువల కోసమే ఉన్నతి కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఎంఈవో గంగుల నరేశం అన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులకు ఉన్నతిపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఆంగ్ల బోధనపై కొత్త మెళకువలకు ఉన్నతి ఎంతగానో ఉపయోగ పడుతుందని ఎంఈవో తెలిపారు.ఉన్నతి శిక్షణలో భాగంగా పదో తరగతి విద్యార్థులు ఆంగ్ల భాషలో సులభంగా మాట్లాడటం, చదవటంపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో డీఆర్పీలు పి.దరందీప్, రాజశేఖర్, వి.హరినాథ్, సీ.హెచ్. శరత్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పారదర్శకంగా 'గృహలక్ష్మి' లబ్ధిదారుల ఎంపిక



మాట్లాడుతున్న ఎంపీడీవో, అధికారులు

జగిత్యాలరూరల్: గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ఎంపీడీవో రాజేశ్వరి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గృహలక్ష్మి పథకంలో అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. హరితహారంలో హార్టికల్చర్‌లో 14 రకాల మొక్కలను పెంచుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ గంగాధర్, ఏపీవో గంగా లక్ష్మణ్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం వహించొద్దు



పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తున్న ఎంపీవో

కథలాపూర్: గ్రామాల్లో పారిశుధ్యం పనులపై సర్పంచులు, కార్యదర్శులు నిర్లక్ష్యం చేయవద్దని ఎంపీవో గంగాధర్ అన్నారు. శుక్రవారం కథలాపూర్ మండలం పెగ్గెర్ల, కథలాపూర్ గ్రామాల్లో పర్యటించారు. కథలాపూర్‌లో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. ప్రజలు ఇంటి సమీపంలో చెత్త చెదారం పడేయవద్దని సూచించారు. ఆయన వెంట కార్యదర్శులు చెదలు నారాయణ, అరుణ, సత్తయ్య, మహేందర్ ఉన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

ఇబ్రహీంపట్నం: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సామవారం మండలంలోని వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ పక్షోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు తమ ఇంటి వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, వ్యాధులు రాకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీడీ కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

తీరనున్న కష్టాలు..!

- హైలెవల్ బ్రిడ్జీల నిర్మాణానికి నిధులు మంజూరు
- పనులకు శంకుస్థాపన
- త్వరలో పనులు ప్రారంభం



హైలెవల్ వంతెన పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఈశ్వర్,ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు(ఫైల్)

మెట్‌పల్లి రూరల్: భారీ వర్షాలు కురిస్తే చాలు గ్రామీణ ప్రాంతాల్లో వాగుల ప్రవాహనికి దారులు మూసుకుపోయేవి. పలు చోట్ల వంతెనలు లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడేవారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, ప్రజాప్రతినిధుల చొరవతో ప్రభుత్వం హైలెవల్ వంతెనల నిర్మాణానికి సీఆర్ఆర్ గ్రాంట్స్ కింద రూ.6.80 కోట్ల నిధులు మంజూరు చేసింది.

రెండు చోట్ల హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణాలు..

మెట్‌పల్లి మండలంలో రెండు చోట్ల హైలెవల్ బ్రిడ్జీల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కొండ్రికర్ల శివారులోని వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 4 కోట్లు, పెద్దాపూర్-రామారావుపల్లె మధ్యలో గల వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.2.80 కోట్లు కేటాయించింది. ఈ నెల 28న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు వంతెనల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కొండ్రికర్ల శివారులోని వాగులో నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న సమయంలో కోనరావుపేటకు, కథలాపూర్ మండలం వైపు గల ప్రాంతాలకు, వాగు అవతలి వైపు పంట పొలాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారు. చుట్టూ తిరిగి పోవాల్సిన పరిస్థితి ఉండేది. గతంలో పలుమార్లు తాత్కాలికంగా రహదారి ఏర్పాటు చేసుకున్నప్పటికీ వరద నీటి తీవ్రతకు దెబ్బతినేది. అలాగే పెద్దాపూర్-రామారావుపల్లె మధ్యలో వాగుపై వంతెన నిర్మాణం చేపడితే రామారావుపల్లె, కోరుట్ల, కథలాపూర్, వేములవాడ వైపు గల ప్రాంతాలకు వెళ్లేందుకు అనువుగా ఉండడంతో పాటు దూరభారం తగ్గుతుంది.

ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ

కొండ్రికర్ల వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించే విషయంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న ఎమ్మెల్యే గతంలో ప్రస్తుత ఎంపీపీ మారు సాయిరెడ్డిని ఎంపీటీసీగా గెలిపించాలని కోరారు. రూ.50 విలువ గల బాండ్ పేపర్‌పై పలు అభివృద్ధి పనులను చేపడుతానని రాసిచ్చి, ఇచ్చిన మాట ప్రకారం హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు.ఈ వంతెన నిర్మాణం పూర్తయితే ఇక్కడి ప్రాంత ప్రజల కష్టాలు తీరనున్నాయి.

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం



వాగులో నీటి ఉధృతి పెరిగిన ప్రతిసారి ఇబ్బందులు పడేవాళ్లం. వర్షాకాలం వచ్చిందంటే చాలు కొండికర్ల గ్రామస్తులు, రైతులు వాగు అవతలి వైపు వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్లేవాళ్లం. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు అభినందనలు.

– రాజారెడ్డి,గ్రామస్తుడు,కొండ్రికర్ల

వర్షాకాలంలో ఇబ్బందులే..



వర్షాకాలం వచ్చిందంటే చాలు మా అవస్థలు అంత ఇంత కాదు.ఎక్కడికైనా వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడేవాళ్లం. ఎన్నో ఏళ్ల నుంచి నెలకొన్న సమస్య.. రానున్న రోజుల్లో ఇక ఉండదనుకుంటున్నాం. వంతెన పనులు త్వరగా ప్రారంభించాలి.

– రమేష్,గ్రామస్తుడు, కొండ్రికర్ల

టెండర్లు పిలిచాం

కొండ్రికర్ల,పెద్దాపూర్ హైలెవల్ వంతెనల నిర్మాణ పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచాం.టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపడుతాం.కొద్ది రోజుల్లోనే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభం అవుతాయి.

– నిరంజన్‌రెడ్డి,ఏఈ పీఆర్,మెట్‌పల్లి

నూతన పెన్షన్ స్కీం రద్దు చేయాలని నిరసన



ఎండపల్లిలో ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు



ఇబ్రహీంపట్నంలో నల్ల బ్యాడ్జీలతో టీచర్ల నిరసన

జగిత్యాల: ప్రభుత్వం నూతన పెన్షన్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని జాక్టో నాయకులు డిమాండ్ చేశారు. జాక్టో పిలుపు మేరకు ఎండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పదోన్నతులు, బదిలీలు సక్రమంగా అమలు చేయాలని, అన్ని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రవి, హెచ్ఎం శ్రీనివాస్, కుమారస్వామి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని టీఆర్టీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుంగూరి సురేశ్, గుర్రం శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానంతో ఉపాధ్యాయులు తీవ్ర నష్టం చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో లాగా మన రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు.

మల్లాపూర్: కంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేయాలని పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు ఎనుగందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జక్కుల నవీన్‌కుమార్ అన్నారు. శనివారం మల్లాపూర్‌లో నిర్వహించిన పెన్షన్ విద్రోహ దినోత్సవ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ వీర్‌సింగ్‌కి వినతిపత్రం అందించారు. పాఠశాలల్లో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమాల్లో ఎస్టీయూ మండల అధ్యక్షుడు ఎగ్యారపు వెంకటేశ్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సునావత్ రాజు, పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి లక్కడి శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మపురి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాద పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్‌కు ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యులు రోట్టె శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బండి మహేష్, జిల్లా కార్యదర్శి కాశెట్టి రమేశ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

రాయికల్: పాత పెన్షన్ పునరుద్ధరించినప్పుడే ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలకు భద్రత ఏర్పడుతుందని పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రమేష్ అన్నారు. శుక్రవారం పీఆర్టీయూ ఆధ్వర్యంలో రాయికల్ గాంధీ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అంతడుపుల గంగరాజు, మండల అధ్యక్షుడు రాపర్తి నరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి తాటిపాముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: పీఆర్టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం పింఛన్ విద్రోహ దినం పాటిస్తూ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల బాధ్యులు అడ్డగట్ల శ్రీనివాస్,రాజు, నాయకులు పాల్గొన్నారు.

మల్యాల: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్టీయూటీఎస్ మండలాధ్యక్షుడు రత్నాకర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం.విష్ణువర్ధన్‌రెడ్డి, పుప్పాల సత్తయ్య, రాపర్తి వినోద్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెగడపల్లి: సీపీఎస్ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పీఆర్టీయూ టీఎస్ నాయకులు తహసీల్దార్ ఎంఏ ఫరూక్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి వీవోఏల క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న వీవోఏలు

కోరుట్ల రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఈఆర్పీ గ్రామ సంఘం అసిస్టెంట్లకు ఇస్తున్న వేతనాన్ని రూ. 5 వేల నుంచి 8 వేలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం పట్ల వీఓఏలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఐకేపీ కార్యాలయంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు రాజేశ్, ఏపీఎం శంకర్, సీసీలు, మండల సమాఖ్య సిబ్బంది, అన్ని గ్రామాల వీవోఏలు పాల్గొన్నారు.

మల్యాల: వీవోఏలకు సీఎం కేసీఆర్ గౌరవ వేతనం రూ.2000 పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మల్యాల గ్రామీణ నిరుపేద నిర్మూలన సంస్థ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ చిత్ర పటానికి వీఓఏలు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీవోఏ యూనియన్ నాయకులు వంగ సుజాత, పుష్పలత, సుమలత, రజని, శైలజ, లక్ష్మిత, సాత్విక, సుధ, తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ (వీవోఏ)ల గౌరవ వేతనం పెంచడం పట్ల గొల్లపల్లిలో వీవోఏలు సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండలంలోని వీవోఏలు పాల్గొన్నారు.

కథలాపూర్: వీవోఏల వేతనం రూ. 5,900 నుంచి రూ. 8 వేలకు పెంచడంతో మండలకేంద్రంలోని సెర్ప్ కార్యాలయం ఆవరణలో వీవోఏలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీవోఏల సంఘం ప్రతినిధులు లక్ష్మి, స్వప్న, రమేశ్, లలిత, సుప్రియ, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన యువతకు ఓటుహక్కు కల్పించాలి

జగిత్యాలరూరల్: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఏపీఎం గంగాధర్ అన్నారు. శుక్రవారం మండల సెర్ప్ కార్యాలయంలో ఓటరు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమంలో సీసీలు గంగారాం, రవీందర్, సాగర్, సంతోష్, రాజేందర్ పాల్గొన్నారు.

పెగడపల్లి: మండలంలలో నేడు, రేపు నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ ఎంఏ ఫరూక్ కోరారు. ఓటరు నమోదు, చేర్పులు, మార్పులపై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌వోలతో ఆయన సమావేశమై మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 410 దరఖాస్తులు నూతన ఓటరు నమోదు కోసం వచ్చాయన్నారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండినా ప్రతి ఒకరిని ఓటరు జాబితాలో చేర్చాలని, ఇందుకు బీఎల్‌వోలు ఇంటింటా సర్వే చేయాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

జై గణేశ్ భక్త సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాజేశ్

మల్లాపూర్: జై గణేశ్ భక్త సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బొద్దు రాజేశ్(సాతారం)ను నియమించినట్లు సంఘం వ్యవస్థాపకుడు జైన్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బొద్దు రాజేశ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాబోయే గణేశుడి ఉత్సవాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తన నియామకానికి కృషి చేసిన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు జైన్ కుమార్ చారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

మెట్‌పల్లి: ఆర్ఎంపీ, పీఎంపీల డివిజన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం పట్టణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండి శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఆరేళ్ల రవి, కోశాధికారిగా కొప్పుల లక్ష్మీనర్సయ్యను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు సన్మానించారు.

కోరుట్లలో 'గడప గడపకూ కాంగ్రెస్'



ప్రచారం చేస్తున్న నర్సింగరావు నాయకులు

కోరుట్ల: టీపీసీసీ సభ్యుడు జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో శుక్రవారం కోరుట్ల పట్టణంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నాలుగో రోజు కొనసాగించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కాంగ్రెస్ పాలనలో చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, నాయకులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ఉన్నత విద్య, వసతి

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: గురుకుల కళాశాలల్లో విద్యార్థులకు మంచి విద్య, వసతి, భోజనం లభిస్తోందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో మహాత్మా జ్యోతి బాపూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను ఎమ్మెల్సీ రమణతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడ్డాక 204 జూనియర్ కళాశాలలు, 17 డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలు ఏర్పాటు చేసుకున్నట్లు, గురుకులాల్లో రిజర్వేషన్లతో కులమత ప్రస్తావన లేకుండా అందరు కలిసి చదివే అవకాశం ఉందన్నారు. 6 లక్షల మందికి చదువు, భోజనం, వసతి అందుతోందని పేర్కొన్నారు. అలాగే మన ఊరు మన బడి పథకం ద్వారా రాష్ట్రంలో 7200 కోట్లతో 9600 పాఠశాలల్లో మన ఊరు మన బడి పథకం కింద మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషితో యావర్‌రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం ఏర్పడిందని, కేటీఆర్, కవిత చొరవ తీసుకుని ఏర్పాటు చేశారన్నారు. సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ తరహాలో జగిత్యాలను అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఆర్డీవో నర్సింహమూర్తి, ఆర్‌సీవో గౌతమ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి భూమిని అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాలటౌన్: జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని సర్వేనంబర్ 124లో మాదిగ కులస్తుల ఉమ్మడి భూమి పది గుంటలలో కొంత భూమిని వ్యక్తిగతంగా అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు శుక్రవారం జగిత్యాల కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆస్తిని అమ్ముకున్న వ్యక్తులపై చర్యలు తీసుకుని తమ భూమిని తమకు దక్కేలా చూడాలని ఎమ్మెల్యేకు వినతిప్రతం సమర్పించారు.

నిరుపేదలకు వరం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్



చెక్కులు పంపిణీ చేస్తున్న సంజయ్

కోరుట్ల రూరల్: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిరుపేదలకు వరం లాంటివని బీఆర్ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు అన్నం అనిల్, దారిశెట్టి రాజేశ్, కౌన్సిలర్లు, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

కోరుట్ల: విశ్వ బ్రాహ్మణుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్ అసోషియేషన్ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ బందు పథకం ద్వారా విశ్వబ్రాహ్మణుల కు రూ. 1 లక్ష ఆర్థికసాయం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, కౌన్సిలర్ గుండోజి శ్రీనివాస్, సంఘం జిల్లా అధ్యక్షుడు సద్గురు, పట్టణ అధ్యక్షుడు బొమ్మెన విజయ్ పాల్గొన్నారు.

మా ఐకేర్ ఆప్టికల్ ప్రారంభం

పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మా ఐకేర్ ఆప్టికల్‌ను కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. అనంతరం పట్టణంలో సెలబ్రిటి బ్రాండ్ షాప్‌ను బీఆర్ఎస్ నాయకుడు కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల ప్రజలకు మేలు



పెగడపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

పెగడపల్లి: కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజ్జల స్వామి అన్నారు. గడగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పెగడపల్లిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ప్రజాసంక్షేమ పథకాలు, గతంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంటు, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. ధర్మపురిలో స్థానికేతరులు ఎమ్మెల్యేగా ఉండటం వల్ల ప్రజలనుకున్న స్థాయిలో అభివృద్ధి జరుగడంలేదని విమర్శించారు. దళితబంధు పథకం అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. నాయకులు వెంకటరావు, కొమురయ్య, అశోక్‌రెడ్డి, నందిరెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'మేరీ మాటీ మేరా దేశ్'



మట్టి సేకరిస్తున్న బీజేపీ నాయకులు

పెగడపల్లి: అమర జవాన్లు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పౌరులను గౌరవించుకోవడం కోసం పీఎం నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రచారం చేపట్టినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. దేశవ్యాప్తంగా మేరీ మాటీ మేరా దేశ్ పేరుతో అమరవీరుల జ్ఞాపకార్థం వివిధ ప్రాంతాల నుంచి పవిత్ర మట్టిని సేకరించి డిల్లీలో అమృత్ వాటికను నిర్మిచేందుకు మట్టిని తీసుకెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు కొమురెల్లి, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనసూర్య, నాయకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని మూలరాంపూర్‌లో నా భూమి, నా దేశం కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు సామవారం ఇంటింటికీ తిరిగి బీజేపీ నాయకులు మట్టి సేకరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్‌కుమార్, మండల అధ్యక్షుడు బట్టు జకరయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెన నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి రణదీర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు నవీన్ ,కిసాన్‌మోర్చా మండల ఉపాధ్యక్షుడు కటకం రాజేశ్వర్, బొశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: మేరా దేశ్...మేరా మిట్టి (మట్టి) కార్యక్రమంలో భాగంగా బీర్‌పూర్ మండలం తుంగూర్‌లో శుక్రవారం బీజేపీ నాయకులు ఇంటింటా మట్టిసేకరించి ప్రవిత్రమైన శివాలయంలో భద్రపరిచారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మ్యాడ జనార్ధన్, ప్రధాన కార్యదర్శులు ఆడెపు రేమష్, అప్పాల జలేంధర్, నాయకులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి మిత్రుల ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న మిత్రులు

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామానికి చెందిన గట్ల రాము నిరుపేద కుటుంబం కావడంతో 20 రోజుల క్రితం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో రాము చిన్ననాటి మిత్రులు అతని తల్లి కమలకు ఆర్థికసాయం అందించారు. మిత్రులు బుర్రి అరుణ్, వంగరి మనోజ్, కొండూరి రాజు, అడ్డగట్ల అర్జున్, బోగ గణేశ్, బేతి రమేశ్, మర్రిపల్లి అరవింద్, పవన్, రిత్విక్ కలిసి శుక్రవారం రూ.28 వేల ఆర్థికసాయం అందజేశారు.